# తోడేలు - మేక పిల్ల



ఒక సెలయేరు దగ్గరికి నీళ్ళు తాగడానికి ఒక మేక పిల్ల వచ్చింది. అప్పుడే అక్కడికి ఒక తోడేలు కూడా వచ్చింది. తోడేలు కి ఆ మేక పిల్లని తినవలె అని దుష్ట బుద్ధి పుట్టి, ఆ మేక పిల్లతో "నేను తాగుతున్న నీళ్ళు ఎంగిలి చేస్తావా ? చూడు నిన్ను ఏం చేస్తానో " అని అంది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అప్పుడు ఆ అమాయక మయిన మేక పిల్ల "అయ్యా నేను ఇవతల ఒడ్డున నీళ్ళు తాగుతున్నాను. మీరు అవతలి ఒడ్డున నీళ్ళు తాగుతున్నారు. మీ నీళ్ళు నేను ఎలా ఎంగిలి చేస్తాను" అని అడిగింది.

ఆ మాట విని తోడేలు "నువ్వు ఆరు నెలల క్రితం - నన్ను తిట్టావు, అది నువ్వు చేసిన తీవ్ర మయిన తప్పు, అందుకు నిన్ను శిక్షించాలి" అని అనగా.. మేక పిల్ల "అయ్యా నేను మూడు నెలల పిల్లను, ఆరు నెలల క్రితం మిమ్మల్ని నేనెలా తిట్టగలను?" అని అడిగింది.

అప్పుడు తోడేలు, నువ్వు కాకపోతే నీ తండ్రి కాని, నీ తల్లి కాని తిట్టకూడదా అని ఆ మేక పిల్లని చక్కా తిని పోయింది.

## పిల్లలూ మరి ఈ కథలో నీతి ఏమిటి ?

### లేని నేరములు మోపి ఇతరులకి కీడు చెయ్యుటమే దుష్టుల పని.అందుకని దుష్టులకి ఎప్పుడూ దూరంగా ఉండవలెను.

Keywords: Todelu Meka Pilla Katha, Neeti Kathalu, Pillala Neeti Kathalu, Baalala Neethi Kathalu, Meka Pilla, Todelu, Wolf and the Lamb

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com